హుస్నాబాద్‌ను అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

కరోనాతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్ళా, హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతోనే బ్రతికాను. ఈ జీవితం హుస్నాబాద్ ప్రజల సేవకే అంకితం.. సతీష్ కుమార్

హుస్నాబాద్ నవంబర్ 25 (వాయిస్ టుడే) హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బి వినోద్ కుమార్ లు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ ను ఈ తొమ్మిదన్నర ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చేశానని త్రాగునీరు, సాగునీరు ఇబ్బందులను దూరం చేస్తూ మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు, మిషన్ కాకతీయ ద్వారా 465 చెరువులు మరమ్మతులు చేసుకున్నామని, నియోజకవర్గంలో 17 చెక్ డ్యాములు నిర్మించాము, దేవాదుల, మిడ్ మానేరు నుండి నియోజకవర్గానికి సాగునీరు అందిస్తున్నామని, 16 విద్యుత్ సబ్స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రి మాతా శిశు సంరక్షణ కేంద్రం, ప్రతి5వేల ఎకరాలకు ఒక రైతు వేదిక నిర్మాణం చేసి రైతులకు వ్యవసాయానికి సంబంధించిన సలహాలు ఇప్పిస్తున్నామని, కరోనా సమయంలో విశేష సేవలు అందించాము, స్వయంగా నేను కరోనా బారినపడి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాను హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధిలో ముందుకు వెళుతున్నానని ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి, ఈవీఎం మిషన్ పై నాలుగో నెంబర్ కారు గుర్తు ఉంటుందని ప్రజలందరూ ఆశీర్వదించాలని సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి. వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణను సాధించిన కేసీఆర్ అభివృద్ధికి గట్టి పునాది వేశారని కేసిఆర్ పాలనలో రాష్ట్రం ఎలాంటి అలజడి లేకుండా సుభిక్షంగా సంతోషంగా ఉందని ఉమ్మడి రాష్ట్రంలో కొట్లాటలు, కల్లోలిత పరిస్థితులు ఉండేవని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు రాజకీయ వైరుధ్యం లేదు, స్నేహపూర్వక వాతావరణం ఉండేదని రాజకీయాలలో ప్రత్యర్థులు ఉండాలి కానీ శత్రుత్వం ఉండవద్దని రాజకీయాలను ప్రజలకు సేవ చేయడానికి ఉపయోగించాలని కొంతమంది ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆలోచించాలని హితవు పలికారు. గులాబీ పార్టీ క్రమశిక్షణ కలిగిన నైతిక విలువలు కలిగిన నాయకులు కార్యకర్తలను కలిగి ఉందని ప్రజాసేవే బీఆర్ఎస్ పార్టీకి పరమావధి అని బి. వినోద్ కుమార్ అన్నారు.

కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణలో తమ గ్రాఫ్ ను కోల్పోయాయి కానీ తమ అంగ బలం, అర్థ బలంతో ఊహజనతమైన, గోబెల్ ప్రచారాలను చేస్తూ ఈవెంట్ మేనేజ్మెంట్ లెక్క పోల్ మేనేజ్మెంట్ వ్యవస్థను నడుపుతున్నాయని జాతీయ పార్టీలమని చెప్పుకునే ఆ పార్టీలు ప్రజల విశ్వాసాన్ని ఎప్పుడు కోల్పోయని, ఇప్పుడు తెలంగాణలో అభివృద్ధి చేస్తామని వస్తున్న ఆయా పార్టీలు వారు పాలించే రాష్ట్రాలలో ఈ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని అక్కడ చేసి చూపించి మన దగ్గరికి వచ్చి చెప్పాలన్నారు.

తెలంగాణ తెస్తామన్నాం తెచ్చి చూపించాం, కోటి ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టులు కట్టాం, సంక్షేమ పథకాలలో దేశానికి ఆదర్శంగా ఉన్నాం.

ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని కేసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడడం ఖాయం, హుస్నాబాద్ నియోజకవర్గం నుండి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ గెలవడం ఖాయమని బి.వినోద్ కుమార్ ఘంటాపథంగా తెలియజేశారు.

భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని పాస్టర్లకు అభ్యర్థన

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ ఆధ్వర్యంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ భువనగిరి నడిబోడ్డున అత్యంత పవిత్రస్థలం ఇండియా మిషన్ కాంపౌండ్ లో ఇండియా మిషన్ పాస్టర్ల ప్రార్థనలు మరియు పిన్నింటి స్టాన్లీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎం డి ఆతహర్ సీనియర్ దైవజనులు పిన్నింటి స్వామిదాసు రెవరెండ్ డా సునీల్ కే పిన్నింటి, ఐ ఎం ఐ ప్రెసిడెంట్ రెవరెండ్ మోసెస్ జూడ రెవరెండ్ దినకర్ రెవరెండ్ సాల్మన్ పాల్గొన్నారు.

తూప్రాన్ మండలంలో గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుంకుంట నర్సారెడ్డి ఇంటింటా విస్తృత ప్రచారం

తూప్రాన్, నవంబర్ 25 (ప్రాజబలం న్యూస్) :- తూప్రాన్ మండలంలోని వివిధ గ్రామాలలో గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నరసారెడ్డి తూప్రాన్ మండలంలోని విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని దాతరపల్లి ఇస్లాంపూర్ ఇమాంపుర్ గ్రామాల్లో తూప్రాన్ మున్సిపాలిటీలోని గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అర్జించారు. రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కడితే పేదల జాగలు గుంజుకుని ద్రోహం చేశాడని చదువుకున్న నిరుద్యోగులకు ఒక ఉద్యోగం ఇవ్వలేక చతికిల పడ్డాడని తెలంగాణ ఉద్యమకారులకు ద్రోహం చేశాడని మరి ఒకసారి అధికారం కట్టబెడితే రాష్ట్రాన్ని అమ్ముకుంటాడని కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సరెడ్డి సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ పల్లెర్ల రవీందర్ గుప్తా, చిన్న నాగరాజుగౌడ్, బాయికాడి వెంకటేష్, అజయ్, అనిల్, ఉమర్ బాయ్ , నర్సింలు, విశ్వ రాజ్, నేత మహేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శశి భూషణ్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సర్గల దేవయ్య, యాదగిరి, నరసింహులు, భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.ం

చిప్పలపల్లి లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

ఎంపీపీ జనగామ శరత్ రావు

ముస్తాబాద్ నవంబర్. 25 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండల ఎంపీపీ జనగామ శరత్ రావు చిప్పలపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చిప్పలపల్లి లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ముచ్చటిస్తూ మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు అందుతాయని, తెలంగాణకు కేసిఆర్ ఉంటేనే భరోసా అని పేర్కొన్నారు.కేటీఆర్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో తాడేపు ఎల్లం గాడిచర్ల దేవయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమటి రాజమల్లు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంచర్ల రాజా లింగం గౌడ్, మాచేటి లక్ష్మణ్, శ్రీనివాస స్వామి, లింగం ,రమేష్, సతీష్ ,భరత్, బాబు ,బాల కొమురయ్య, పోశయ్య, హనుమయ్య, లింగం, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నేడు మఖ్తల్ కు అమిత్ షా రాక...

మఖ్తల్ నవంబర్ 25 వాయిస్ టుడే ప్రతినిధిబీ మఖ్తల్ పట్టణంలో నిర్వహించే సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం హాజరుకానున్నారు. ఎల్లమ్మ కుంట వద్ద జరిగే సభను పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను అభ్యర్థి జలంధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొండయ్య, పరిశీలించారు. ఆ తర్వాత కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప కుమారుడు విజయేంద్ర, జాతీయ నాయకులు తరుణ్ చుగ్ నేరేడు గోమ్ మఠంను పరిశీలించి మఠాధిపతి పంచమ సిద్దలింగ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

వేరే జిల్లాల నుంచి ఈవీఎంలు మన జిల్లాకు తరలింపు: జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్25) జిల్లాకు అదనంగా నల్గొండ నుండి 300, ఖమ్మం జిల్లా నుండి 200 మొత్తం 500 ఈ వి.ఎంలు కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఎన్నికల సంఘం కేటాయించిన 500 యూనిట్లు శనివారం రాత్రి జిల్లాకు చేరుకున్నాయని, జిల్లాకు చేరుకున్నటువంటి ఈవీఎంలను ప్రాథమిక స్థాయి మొదటి దశ చెకింగ్ నిర్వహించి, ఆయా నియోజకవర్గాలకు పంపనున్నట్లు చెప్పారు. రిజర్వుడ్ తో పాటు ఈవిఎంలు అవసరమైన నియోజకవర్గాలకు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉంచినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సి ఐ ఎల్ ఇంజినీర్లు తనిఖీ తదుపరి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పటిష్ట భద్రత మధ్య ఈవిఎం గోదాములో భద్రపరచినట్లు చెప్పారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నుండి రజాక్, సిపిఎం నుండి సలీం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్న జడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్. సర్పంచ్ సుకన్య రమేష్.

మెదక్ తూప్రాన్ నవంబర్ 25 వాయిస్ టుడే ప్రతినిధి :- బిజెపి కాంగ్రెస్ లో చేరిన వ్యక్తులను తిరిగి పార్టీలో చేర్చుకోవడం జరిగిందని జెడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ సుకన్య రమేష్ గ్రామస్తులతో సమావేశమై కెసిఆర్ పథకాలు వివరించి గ్రామంలో ఏసమస్య వచ్చినా నేను ముందుంటారని ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామానికి చేసిన సేవను వివరించి, అనంతరం జడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్ ఇస్లాంపూర్ గ్రామానికి వచ్చి మండలంలో నేను జెడ్పిటిసిగా ఉన్నాను ఇస్లాంపూర్ గ్రామం నుండి నన్ను సర్పంచిగా ఎంపిటిసిగా ఎన్నో పదవులు కట్టబెట్టారు, గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం ముఖ్యమంత్రి కెసిఆర్ తో మంత్రి హరీష్ రావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పనులను తీసుకెళ్లాం మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది గ్రామస్తుల మందరం ముఖ్యమంత్రి కేసీఆర్ను భారీ మెజార్ తో గెలిపించి కావలసిన అవసరాలు తీర్చుకుందాం అని గ్రామస్తులతో చర్చించి, వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు వివరించి గ్రామస్తులను వివిధ కుల సంఘాల నాయకులను బిఆర్ఎస్ పార్టీ కాండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామస్తుల మందరం ఐక్యమత్యంతో ఉంది ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి, ప్రభుత్వ పేద్దల తరపున నేను ఉన్నానని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, మండల ప్రజలకు మీకు ఏ సమస్య ఉన్న నేను తీరుస్తానని మాట ఇచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మన గజ్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఖ్యమంత్రి కేసీఆర్ ను భారీ మెజార్టీ గెలిపించుకుందామని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల పోరం అధ్యక్షులు భగవాన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, కుమ్మరి నర్సింలు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో బీఆర్ఎస్‌కి భారి షాక్ కాంగ్రెస్ పార్టీ లో చేరికలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో: అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరికలు ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ భొజ్జు పటేల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు కామెరి దుర్గ ప్రసాద్ తోపాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువనాయకులు కామెరి శ్రీనివాస్,మురళి,సుందర్,జాలం, సాయి,రమేష్ పటేల్ కుమ్మరి కుంట ,సోము పటేల్ రాజుగుడా,రాజా బాబు,తుడుం రాజు,వడ్డరి రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేడమా బుజ్జి పార్టీ కండువలు వేసి సాధారణంగా ఆహ్వానించారు.

2,96,60,000 రూపాయలు సీజ్ చేసినట్లుగా జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్25: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో బాగంగా తనిఖీలలో 2 కోట్ల 96 లక్షల 60 వేల రూపాయల నగదు సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పట్టుబడిన నగదుకు సంబంధించి తగిన ఆధారాలతో జిల్లా గ్రీవాన్స్ కమిటీ పరిశీలన తదుపరి 2 కోట్ల 58 లక్షల 93 వేలు విడుదల చేసినట్లు ఆమె చెప్పారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా 222 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 2750 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు వినియోగించుకోవాలని చెప్పారు. అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులు సి విజిల్ యాప్ కు కానీ, 1950 24 గంటలు పని చేయు కంట్రోల్ రూముకు కానీ తెలియచేయాలని, పిర్యాదు చేసిన వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే... పెద్ద ఎత్తున ఆశీర్వదించాలన్న వాకిటి శ్రీహరి..

మఖ్తల్ నవంబర్ 25 వాయిస్ టుడే ప్రతినిధి : తెలంగాణలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మఖ్తల్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి కోరారు. నర్వ మండలంలోని రాంపూర్, యాంకి, నాగిరెడ్డి పల్లి, బెక్కర్ పల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. గ్రామాల్లో విద్యార్థులు బస్ సౌకర్యం కోరుతున్నారని, మరుగుదొడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రచారంలో నేతలు మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,గోపాల్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, ఆంజనేయ గౌడ్, , సూరి నాన్న గుప్తా, చంద్రకాంత్ గౌడ్, గణేష్, మాన్వి రామారావు,నీలపా,శివాజీ, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

పెద్ద ఎత్తున ఆశీర్వదించాలన్న వాకిటి శ్రీహరి..

మఖ్తల్ నవంబర్ 25 వాయిస్ టుడే ప్రతినిధి : తెలంగాణలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వ మేనని, మఖ్తల్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి కోరారు. నర్వ మండలంలోని రాంపూర్, యాంకి, నాగిరెడ్డి పల్లి, బెక్కర్ పల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. గ్రామాల్లో విద్యార్థులు బస్ సౌకర్యం కోరుతున్నారని, మరుగుదొడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రచారంలో నేతలు మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి, కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నాగరాజ్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,గోపాల్ రెడ్డి, రవి కుమార్ యాదవ్, ఆంజనేయ గౌడ్, , సూరి నాన్న గుప్తా,చంద్రకాంత్ గౌడ్, గణేష్, మాన్వి రామారావు,నీలపా,శివాజీ, లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అక్కన్న పేట్ మండలంలోని పలు గ్రామాల్లో పొన్నం ప్రచారయాత్ర

అక్కన్నపేట నవంబర్ 25 (వాయిస్ టుడే) అక్కన్న పేట్ మండలం లోని పలు గ్రామాల్లో, తండాల్లో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ శనివారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని తుర్క వాని కుంట, పొతారం (జే), గండి పల్లి, సరి రాం తండా, బోరింగు తండా, పంచ రాయి తండా, చౌడు తండా, బంగారులోద్ది తండా, జాలువాయి తండా, సేవాలాల్ తండా, బంజారా హిల్స్ తండా, కుందని వాని పల్లె ల్లో పొన్నం పర్యటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, సింగిల్ విండో చైర్మన్ బోలిషేట్టి శివయ్య, అక్కన్న పేట్ సర్పంచ్ సంజీవ రెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య, డైరెక్టర్ లు బండి కుమార్ గౌడ్, బుర్ర ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.